www.aksharadarbar.com
మంగళవారం 24, సెప్టెంబర్ 2024

# అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :197 | పేజీలు : 06 | వెల : 05

# జాతీయ రహదారులను అభివృద్ధి చేయండి



- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్‌కు వినతిపత్రం

05

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరిన మంత్రి సీతక్క
- రాజ్‌భవన్‌లో ఇరువురి భేటీ..

05

## చేపల లారీ బోల్తా..

- ఎగబడి ఏరుకున్న జనం... తోపులాట
- మానుకోట జిల్లాలో ఘటన

05



## ల్యాబ్‌కు యాదగిరి గుట్ట లడ్డు

తిరుమల ఇష్యూ వేళ అలర్టయిన యాదాద్రి అధికారులు

05



# ఎఫ్ డీవోపై వేటు!



## సర్వీస్ నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

కొందరికి లబ్ధి చేకూర్చేలా ఎఫ్ఆర్ వోగా పలు అక్రమాలు

- అటవీ భూమి సరిహద్దులు, మ్యాప్, రికార్డులు చేంజ్
- విచారణలో అక్రమాలు నిజమేనని వెల్లడి
- వెంకన్నను సర్వీస్ నుంచి తొలగిస్తూ పీసీసీఎఫ్ ఉత్తర్వులు జారీ
- అటవీశాఖలో కలకలం

02

విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన అటవీ శాఖలోని ఓ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్ డీవో)పై వేటుపడింది. విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో ఆయన్ను సర్వీస్ నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ భూమిని ఇతరులకు అప్పగించడానికి పలు అక్రమాలకు ఒడిగట్టిన ఎఫ్ డివో ను ప్రభుత్వం సర్వీస్ నుంచి తొలగించడం అటవీ శాఖలో సంచలనం కలిగించింది. వివరాల్లోకి వెళితే.. 2016 నుంచి అక్టోబర్ 11 నుంచి 2018 జూన్ 30వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలోని ఇల్లందు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ ఆర్ వో) గా కర్నావత్ వెంకన్న పనిచేశారు. ఆ సమయంలో వెంకన్న విధి నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అటవీ భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం చేశారనే ఫిర్యాదులొచ్చాయి. ప్రధానంగా ఇల్లందు మండలం పూసపల్లి గ్రామం వద్ద ఉద్దేశపూర్వకంగా వెంకన్న ఎఫ్ఆర్ఓ ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరేలా అటవీశాఖ భూముల సరిహద్దులను, మ్యాప్, రికార్డులను మార్చారని ఆరోపణలొచ్చాయి. 549/ఏ, 556, 557, 558/1 సర్వే నంబర్లలోని సుమారు 82 ఎకరాల అటవీ శాఖ భూముల సరిహద్దులను వెంకన్న ఉద్దేశపూర్వకంగా మార్చారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో వెంకన్నపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా అటవీశాఖ ఖమ్మం జిల్లా అధికారి (డీఎఫ్ వో) క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపారు. - అక్షరదర్బార్, నిఘావిభాగం

# ఇన్ స్పెక్టర్ మల్లయ్యపై చర్యలు

## ఐజీ ఆఫీసుకు అటాచ్

వరంగల్ మహా నగరంలో మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ మల్లయ్యపై వేటు పడింది. ఆయన్ను ఐజీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదల చేశారు. సెటిల్ మెంట్లతోపాటు భూతగాదాలు, చిట్స్ వివాదాల్లో తల దూర్చుతున్నారని ఇన్ స్పెక్టర్ మల్లయ్యపై ఇటీవలికాలంగా ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఫలితంగానే మల్లయ్యను మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించినట్లు తెలిసింది. -అక్షరదర్బార్, వరంగల్


02 వరంగల్
రాణా అడ్డాగా
సెటిల్ మెంట్లు

అక్షర దర్బార్ ఎఫెక్ట్

# వాడివేడిగా

- బల్దియా కౌన్సిల్ సమావేశం
- అవమానిస్తున్నారంటూ బీజేపీ కార్పొరేటర్ల ధర్నా
- ప్రతిపక్ష కార్పొరేటర్లపై ప్రభుత్వం వివక్ష చూపుతోందంటూ ఆగ్రహం
- కొట్టిపారేసిన అధికార పక్షం..
- పలు కీలక అంశాలకు ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం

06




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. - అక్షరదర్బార్, హన్మకొండ

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక




- సర్వీస్ నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- కొందరికి లబ్ధి చేకూర్చేలా ఎఫ్ఆర్ వోగా పలు అక్రమాలు
- అటవీ భూమి సరిహద్దులు, మ్యాప్, రికార్డులు చేంజ్
- విచారణలో అక్రమాలు నిజమేనని వెల్లడి
- వెంకన్నను సర్వీస్ నుంచి తొలగిస్తూ పీసీసీఎఫ్ ఉత్తర్వులు జారీ
- అటవీశాఖలో కలకలం

# ఎఫ్‌డీవోపై వేటు!

**అక్షరదర్బార్, నిఘావిభాగం :**

విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన అటవీ శాఖలోని ఓ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్ డీవో)పై వేటుపడింది. విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో ఆయన్ను సర్వీస్ నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ భూమిని ఇతరులకు అప్పగించడానికి పలు అక్రమాలకు ఒడిగట్టిన ఎఫ్ డివోను ప్రభుత్వం సర్వీస్ నుంచి తొలగించడం అటవీ శాఖలో సంచలనం కలిగించింది. వివరాల్లోకి వెళితే.. 2016 నుంచి అక్టోబర్ 11 నుంచి 2018 జూన్ 30వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలోని ఇల్లందు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ ఆర్ వో) గా కర్నావత్ వెంకన్న పనిచేశారు. ఆ సమయంలో వెంకన్న విధి నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అటవీ భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం చేశారనే ఫిర్యాదులొచ్చాయి. ప్రధానంగా ఇల్లందు మండలం పూసపల్లి గ్రామం వద్ద ఉద్దేశపూర్వకంగా వెంకన్న ఎఫ్ఆర్ఓ ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరేలా అటవీశాఖ భూముల సరిహద్దులను, మ్యాప్, రికార్డులను మార్చారని ఆరోపణలొచ్చాయి. 549/ఏ, 556, 557, 558/1 సర్వే నంబర్లలోని సుమారు 82 ఎకరాల అటవీ శాఖ భూముల సరిహద్దులను వెంకన్న ఉద్దేశపూర్వకంగా మార్చారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. ఈ నేపథ్యంలో వెంకన్నపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దీంతో అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా అటవీశాఖ ఖమ్మం జిల్లా అధికారి (డీఎఫ్ వో) క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపారు.

**- నిజమేనని వెల్లడి**

డీఎఫ్ వో విచారణలో వెంకన్నపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఉన్నట్లు తేలింది. డీజీపీఎస్ ప్రామాణికరించబడిన మ్యాప్ ను తీసుకోకుండా ఎఫ్ఆర్ వో గా వెంకన్న కొంతమందికి లబ్ధి చేకూరే విధంగా అటవీశాఖ భూమిలో నుంచి కొంత ల్యాండ్ ను మినహాయించేలా సరిహద్దులు, మ్యాపును, రికార్డులను మార్చేసినట్లు విచారణలో వెల్లడైంది. నేరపూరిత ఉద్దేశంతో ఇలా చేశారని, ఇది ప్రభుత్వాన్ని మోసం చేయడమేనని డీఎఫ్ వో తన నివేదికలో స్పష్టం చేశారు. కొంతమందికి ప్రయోజనం చేకూర్చే విధంగా అటవీ భూమిని సరిహద్దులను, మ్యాప్, రికార్డులను మార్చడం నేరపూరిత కుట్రగా విచారణ అధికారి తేల్చారు. ఎఫ్ ఆర్ వోగా వెంకన్న అటవీశాఖ భూమి సరిహద్దులను మార్చడంతో పాటు జీపీఎస్ మ్యాపును చాలాసార్లు మార్చినట్లు విచారణలో తేలిందని నివేదికలో డీఎఫ్ వో తెలిపారు. తనకు అందిన ఈ నివేదికను అటవీశాఖ భద్రాద్రి కొత్తగూడెం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) పరిశీలించారు. అనంతరం వెంకన్నపై క్రమశిక్షణ చర్యల కోసం సీసీఎఫ్ అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్)కు సిఫారసు చేశారు.



## తొలగింపునకు నిర్ణయం

అక్రమాలకు సంబంధించిన రికార్డులతో పాటు విచారణ అధికారి నివేదికను పరిశీలించిన ప్రభుత్వం అభియోగం మోపబడిన అధికారి చేసిన తీవ్రమైన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని అభియోగాలు వెంకన్నకు సేవ నుంచి తొలగింపు శిక్ష విధించాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎఫ్ డీవో వెంకన్నను సర్వీస్ నుంచి తొలగిస్తూ అటవీశాఖ పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్రియల్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అటవీ శాఖలో ఒక ఎఫ్ డీవో స్థాయి అధికారిని ప్రభుత్వం సర్వీస్ నుంచి తొలగించడం ఇదే మొదటిదని తెలిసింది. కర్నావత్ వెంకన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, మహబూబాబాద్ జిల్లా సహా వివిధ ప్రాంతాల్లో ఎఫ్ఆర్ఓ గా పనిచేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతున్న సమయంలో వెంకన్న ఎఫ్ డీవోగా పదోన్నతి పొందారు. ఎఫ్ డీవోగా ఫస్ట్ పోస్టింగ్ ఇతర జిల్లాలో పనిచేసిన ఆయన తర్వాత బదిలీపై ఇల్లందు ఎఫ్ డీవోగా వెళ్లారు. ఇల్లందు ఎఫ్ డీవోగా విధులు నిర్వహిస్తుండగానే ఆరేళ్లకు ప్రభుత్వం ఆయన్ను సర్వీస్ నుంచి తొలగించడం అటవీ శాఖలో కలకలం రేపింది.



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న సీపీ

## పోలీసులపై గౌరవం పెరిగేలా ఉండాలి

- గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా ప్రజలను చైతన్యపర్చాలి
- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- పరకాల పోలీస్ స్టేషన్ లో సీపీ తనిఖీ

అక్షర దర్బార్, పరకాల: పరకాల పోలీస్ స్టేషన్‌ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరంగా స్పందించి సేవలు అందించాలని చెప్పారు. గ్రామాలలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రజల భద్రత పోలీస్ బాధ్యత అని పోలీస్ పై ప్రజలకు గౌరవం పెరిగే విధంగా విధులు చేయాలని సూచించారు. పరకాల పోలీసుల పనితీరును సీపీ మెచ్చుకున్నారు. సీపీ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ రవీందర్ ఉన్నారు.

## చిన్నారులను అంగన్ వాడీల్లో చేర్పించాలి


**అంగన్ వాడీ సూపర్ వైజర్ రజిత**

అక్షర దర్బార్,భూపాలపల్లి: చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని భూపాలపల్లి సెక్టార్ అంగన్ వాడీ సూపర్ వైజర్ రజిత అన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని, మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభా రాణి, గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, ఉపాధ్యాయులు పెద్దన్న నాయక్, అంగన్వాడీ ఆయా సుభద్ర, పిల్లలు పాల్గొన్నారు.

## దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం

- చర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో..
- పట్టించుకోని సంబంధిత అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ప్రభుత్వం భరోసానిచ్చింది. కానీ ఆచరణలో పెట్టకపోవడంతో నిరుపేద విద్యార్థులకు మండలంలోని చర్లపాలెం గ్రామంలో నాసిరకమైన దొడ్డు బియ్యంతో అన్నం వండి పిల్లలకు పెడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...చర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉండగా, పాఠశాలలో పురుగులు పట్టిన బియ్యంతో విద్యార్థులకు అన్నం వండి పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం విలేకరుల దృష్టికి తీసుకొచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల సొంత గ్రామంలో ఇలా ఉంటే ఇక మండలంలో వేరే గ్రామాల పరిస్థితి ఎలాగా ఉంటుందో అర్థం చేసుకోవాలని మండిపడుతున్నారు. అలాగే విద్యార్థులకు మాథ్స్ టీచర్ సరిగ్గా బోధించడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లిన ఇంత వరకు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సన్న బియ్యంతో విద్యార్థులకు అన్నం వండి పెట్టాలని కోరారు.



# తీపి కబురు..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- అక్టోబర్ 15 నుంచి లబ్ధిదారుల ఎంపిక
- వారం రోజుల్లోనే విధి విధానాలు ఖరారు
- డబుల్ బెడ్ రూంల అంశంపైనా త్వరలోనే నిర్ణయం
- వచ్చే నెల 2 నుంచి హెల్త్ కార్డులు, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



అక్షరదర్బార్, ఖమ్మం: తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వారం రోజుల్లో విధివిధానాలను రూపొందిస్తామని చెప్పారు. అక్టోబరు 15 నుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు అందించే అంశంపై కేబినెట్‌లో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల 2 నుంచి అర్హులకు హెల్త్‌కార్డులు, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసమావేశంలో ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు.

### పకడ్బందీగా ...

రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలని ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం అమలు చేసేందుకు వివిధ రాష్ట్రాలకు గృహ నిర్మాణ పథకాల విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఓ బృందాన్ని పంపిన విషయం విదితమే. ఇందుకు తెలంగాణ సర్కార్ ఇచ్చిన ఆమోదం మేరకే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆ బృందం వెళ్లింది. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఎంతో పకడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది.

## నాలుగు విడతల్లో రూ.5 లక్షలు

తెలంగాణలోని 119 నియోజకవర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకుంది. అర్హులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు మరో రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇది వరకే ప్రకటించారు. మొత్తంగా నాలుగు విడతల్లో రూ. 5 లక్షల సాయం ఇవ్వనున్నారు. బేస్ మెంట్ స్థాయిలో రూ.లక్ష, పైకప్పు నిర్మాణం జరిగే సమయంలో మరో రూ.లక్ష, పైకప్పు నిర్మాణం పూర్తయిన తర్వాత మూడో విడతగా రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష ఇలా మొత్తంగా నాలుగు విడతల్లో రూ.5 లక్షల సాయం అందించేందుకు ప్రణాళికలు రూపొందించింది.




## 12 ఏళ్లుగా నిరీక్షణ..

- నేటికీ అందని పరిహారం
- పింఛన్ దారులతో డిపాజిట్లు చేయించిన ఏజెంట్
- సంస్థ దివాళా తీయడంతో ముఖం చాటేసిన ఏజెంట్
- దిక్కుతోచని స్థితిలో డిపాజిటర్లు

అక్షర దర్బార్, రేగొండ: సహారా ఇండియా దివాళా తీయడంతో సంస్థ చైర్మన్ సుబ్రతోరాయ్ చాలాకాలం జైల్లో ఉన్నారు. డిపాజిటర్లకు డబ్బులు చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో అందుకు నిధుల సమీకరణలో ఉండగానే సుబ్రతో రాయ్ మరణించారు. దీంతో డిపాజిటర్లకు చెల్లింపుల బాధ్యతను సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి అప్పగించింది. కానీ, డిపాజిట్ల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంతో దేశవ్యాప్తంగా డిపాజిటర్లు ఆందోళనకు గురయ్యారు. బాధితుల డిపాజిట్ల సొమ్ము తిరిగి చెల్లించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో రిఫండ్ పోర్టల్ ఏర్పాటు చేసినప్పటికీ, చాలా మంది బాధితులకు చెల్లింపులు జరగలేదు.

### దిక్కు మొక్కు లేని వారితో చెల్లింపులు..

ఇక్కడే ఓ ప్రబుద్ధుడు అతి తెలివి ప్రదర్శించాడు. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఓ ప్రబుద్ధుడు గ్రామంలోని ముసలి,ముతక ఒంటరి మహిళలు దిక్కు మొక్కు లేని వారిని ఎంచుకున్నాడు..వారికి ప్రతి నెల ప్రభుత్వం నుండి ఫించన్ రావడంతో వారినే ఆసరాగా చేసుకుని సహారా ఇండియాలో ప్రతి నెల పెట్టుబడులు పెడితే మీకు ఐదు, ఆరేళ్లలో ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మబలికి వారిచేత డిపాజిట్లు చెల్లించి భారీగా లబ్ధి పొందాడు. ఇలా గ్రామంలో చాలా మందితో చెల్లింపులు చెల్లించి కమిషన్లతో బాగానే సెటిల్ అయ్యాడు..

### ఏజెంట్ నట్టేట ముంచాడు..

**పాలడగుల రాజ కొమురయ్య**



నేను వృద్ధున్ని ..నన్ను ఆ ఏజెంట్ నట్టేట ముంచాడు..సహారా ఎందో..దాని కథ ఏందో నాకు తెలదు..నాతో నెలకు రూ..1000 చొప్పున 72 నెలలకు రూ.72,000 కట్టించాడు..అవి కట్టి ఆరేడు ఏళ్లు అవుతున్నాయ్. పైసలు ఏం అయ్యాయి అంటే ఆ ఏజెంట్ సప్పుడు చెయ్యడు. మా మీదే చిర్రు బుర్రు లాడుతాడు. మా ముసల్ది కూడా కట్టింది. దానికి రాలే నాకు రాలే... ఊళ్లో చాలా మందివి డబ్బులు కట్టాం... ఆ ఏజెంట్ ను ఎదుర్కొనే దమ్ము మాకు లేదు.. మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

ఆ ప్రబుద్ధుడి ఘనకార్యం రేపటి సంచికలో..



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ట్రైనీ ఎస్సైలు

## శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సైలే కీలకం


**- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్,భూపాలపల్లి: సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్సైలే కీలకమని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. శిక్షణలో ఉన్న ఎస్సైలు విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళల భద్రత, నేరాలు, దొంగతనాల నియంత్రణ, సైబర్ నేరాల నియంత్రణ పోలీసుల లక్ష్యమని, జిల్లాలో డ్రగ్స్ నిర్మూలపై దృష్టి పెట్టాలని సూచించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగంలో ఎన్నో కఠిన పరిస్థితులు, సవాళ్లు ఉంటాయని వాటన్నింటిని సమర్థంగా ఎదుర్కోవాలని, నిజాయతీగా, అంకితభావంతో సేవలు అందించాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయండి

- సరస్వతి నది పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ అన్నారు. మంగళవారం కాళేశ్వరం ఈవో కార్యాలయంలో ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుట, సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించన్నట్లు తెలిపారు. గోదావరి వద్ద నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ నుండి వ్యర్థాలు గోదావరిలో కలుస్తున్నాయని, ప్రజలు తెలుపగా తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గోదావరిలో అస్థికలు కలిపేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దేవాలయ రూములు ఎందుకు ఇవ్వడం లేదని ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాలు, దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాల కల్పనలో రాజీపడొద్దని తెలిపారు. 2025లో జరుగనున్న సరస్వతి పుష్కరాల నిర్వహణకు ఘాట్ సిద్ధం చేయాలని అన్నారు. గోదావరి హారతి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. రూ.19.39 కోట్ల నిధులతో చేపట్టిన పనుల్లో చాలా వరకు పూర్తయ్యాయని తెలిపారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనాథ రావు తదితరులు పాల్గొన్నారు.









- దసరాకు దండుకునుడే...
- షాపింగ్ మాల్ లో ఇష్టారాజ్యం
- ఆఫర్లతో ఆకర్షిస్తున్న షాపింగ్ మాల్స్
- తూకంలో గోల్ మాల్..

# పిక్స్‌డ్ రేట్లతో.. నిలువు దోపిడి..!

అక్షర దర్బార్, పరకాల: పండుగలు వస్తే ఆఫర్లతో ప్రజలను ఆకర్షించి నిలువు దోపిడీ చేసే లక్ష్యంతో షాపింగ్ మాల్స్, వ్యాపార సముదాయాలు పనిచేస్తున్నాయి. పరకాల పట్టణంలోని పలు షాపింగ్ మాల్స్ లో, వస్త్ర దుకాణంలో, కిరాణా వ్యాపారంలో సైతం ఫిక్స్డ రేట్లతో కస్టమర్లను నిలువు దొప్పిడి చేస్తున్నారు. వ్యాపారస్తులు బాంబే, సూరత్, హైదరాబాద్ మదీనా మార్కెట్లలో అతి తక్కువ రేటుకు కిలోల చొప్పున క్వింటాల కొద్దీ వస్త్రాలను కొనుక్కొని వచ్చి వారి సొంత భవనాలలో బట్టలను విడివిడిగా ప్యాక్ చేసి వన్ బై థర్డ్ రేట్ తో ఫిక్స్డ రేట్ బోర్డులతో కస్టమర్లకు పంగనామాలు పెడుతున్నారు. ఒక వస్తువును రెండంతల లాభాలతో అమ్ముతూ సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితిలో పండుగలకు అప్పో సప్పో చేసి కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరా, దీపావళి పండుగలను ఆసరాగా చేసుకొని వస్తువు ఏదైనా డబుల్ త్రిబుల్ రేట్లు పెట్టి అమ్ముతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత దందా సాగుతున్న సేల్స్ ఆఫీసర్స్ ట్యాక్స్ వరకే పరిమితమై రేట్ల పర్యవేక్షణ చేయకుండా రేట్లు నియంత్రించ లేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కన్జ్యూమర్ ఫోరంకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు. షాపింగ్ మాల్స్ సొంత భవనాల్లోనే ప్యాకింగ్ చేస్తూ అధిక రేట్లకు అమ్ముతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తూకంలో మోసాలు

కిరాణా వస్తువులను సైతం షాపింగ్ మాల్స్ లో అధిక రేట్లకు విక్రయిస్తున్నారని ఒక ఆయిల్ ప్యాకెట్ బయట షాపుల కన్నా ₹5 నుండి 7 రూపాయల వరకు అధికంగా అమ్ముతున్నట్లు సమాచారం. పప్పులు, నిత్యావసర వస్తువులను కూడా ప్యాకింగ్ చేసి అధిక ధరకు అమ్మడమే కాకుండా తూకంలో కూడా మోసాలు కనపడుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆఫర్ల పేరుతో ప్రజల్ని ఆకర్షించి అధిక వస్తువులను కస్టమర్లతో కొనిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.


జైపాల్ నాయక్ ను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

## డీవైఎస్ఓను కలిసిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన లావుడ్య జైపాల్ నాయక్ ను మంగళవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తూ, ఎక్కువ మొత్తంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు  పాటుపడతానని హామీ ఇచ్చారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జాగరి అజయ్ యాదవ్, ఎస్ జీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు సాంబమూర్తి, దేవేందర్, వీరన్న, పెంట సదానందం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బంది నియామకంపై సింగరేణి చిన్నచూపు

అక్షర దర్బార్,భూపాలపల్లి: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని రిక్రూట్మెంట్ చేసుకోవడానికి యాజమాన్యం చిన్నచూపు చూస్తుందని సింగరేణి బ్రాంచ్ సెక్రటరీ కంపేటి రాజయ్య విమర్శించారు . ప్రైవేటు వారిని రిక్రూట్మెంట్ చేసుకోవడంలో చూపుతున్న శ్రద్ధ సొంత సిబ్బందిని పెంచుకోవడంలో చూపడం లేదని ఆరోపించారు.  యజమాన్యం అవసరంరీత్యా జమేదార్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి దాదాపుగా 10నెలలు గడుస్తున్నా పరీక్ష ఎందుకు నిర్వహించడం లేదని, సంస్థలో జూనియర్, సీనియర్ ఇన్ స్పెక్టర్ల కొరత కూడా ఉందని, వీటన్నింటినీ చూస్తుంటే అసలు పర్మినెంట్ సెక్యూరిటీ సిబ్బందిని లేకుండా చేసి ప్రైవేట్ వ్యక్తులనే నియమించుకునే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఐఈడీ నిబంధనల ప్రకారం జమేదార్, జూనియర్, సీనియర్ ఇన్ స్పెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

## కరాటే పోటీలో 'వికాస్' జయకేతనం

అక్షర దర్బార్,తొర్రూరు : డివిజన్ కేంద్రంలో ఆదివారం శ్రీధర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పట్టణంలోని వికాస్ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేసి పథకాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ తెలిపారు. మంగళవారం పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... కరాటే పోటీలో వివిధ విభాగాలలో మా విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ని సాధించి అత్యంత అధికంగా మెడల్స్ పొందిన పాఠశాలగా నిలిచిందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతర సాధన, శ్రమ, పట్టుదల మనిషిని ఉన్నత స్థానంలో నిలుపుతాయని అలాగే మా పాఠశాలలో అన్ని రంగాలలో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పథకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



మహేశ్వరం  చెరువును పరిశీలిస్తున్న విద్యార్థులు

## వాతావరణ సమతుల్యతతోనే విరివిగా వర్షాలు

### బిట్స్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్

అక్షర దర్బార్, దుగ్గొండి : వాతావరణ సమతుల్యతతోనే విరివిగా వర్షాలు కురిసి నదులు ప్రవహిస్తున్నాయని బిట్స్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని లక్నేపల్లి పరిధిలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా ప్రపంచ నదుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఎన్సీసీ విద్యార్థులతో కలిసి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నీరే మనిషికి జీవనాధారమని, నదుల్లోకి పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు, రసాయనాలు కలిసి కలుషితమై మానవ జీవితానికి విఘాతం కలుగుతుందని అన్నారు. ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండీ రియాజుద్దీన్ కేడెట్లు ఫ్లకార్డులను ప్రదర్శించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మూర్తి, యాకూబ్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సహాయకుల శిక్షణ

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పతకం ద్వారా పరకాల, నడికూడ మండలాల 24 గ్రామాలలో మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదటి రోజు శిక్షణలో బాగంగా హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో శిక్షణ పొందిన కె. చంద్రశేఖర్ పైపులైన్ లీకేజీ, రిపేర్ మరియు రిపబ్లిక్ మెంట్ లపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈ ఈ మధుకుమార్, ఏఈఈ రమణయ్య, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రిడ్ ఏఈ నాగరాజు, నడికూడ, పరకాల మండలాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం.

అక్షర దర్బార్, పరకాల. వివిధ కేసుల్లో పట్టుబడిన 16 బైక్ లకు బుధవారం ఉదయం 10.30లకు పరకాలలోని ఎక్సైజ్ స్టేషన్ లో వేలం నిర్వహించనున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతారావు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వాహనం ఎంవీ నిర్ణయించిన ధర పై 50% డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

### కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ

అక్షర దర్బార్,మహాదేవపూర్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పూసుకుపల్లి గ్రామంలో 4 సీసీ కెమెరాలు రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు అలాగే నేరాలు చేసిన వారిని గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, కాలేశ్వరం ఎస్సై చక్రపాణి తో పాటు గ్రామస్తులుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

అక్షర దర్బార్, మహాదేవపూర్: సామాజిక సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ పనిచేస్తుందని ప్రోగ్రాం అధికారి టి రమేష్ అన్నారు.  మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డేను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తోటి వారికి కష్టం వచ్చినప్పుడు సేవ చేయడంలో ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్

# వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటా..

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



జర్నలిస్టు నాయకులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఆంధ్రజ్యోతి డెస్క్ జర్నలిస్ట్ కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతి ఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. హైదరాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను (ఓపెన్ హార్ట్ సర్జరీ) జరిపి, కంతిని తొలగించారు. కాగా, రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని, వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి లక్షా యాభై వేల రూపాయలను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు సాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.



గవర్నర్ తో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరిన మంత్రి సీతక్క

### రాజ్ భవన్ లో ఇరువురి భేటీ..

అక్షరదర్బార్, హైదరాబాద్ : ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాష్ట్ర మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క కోరారు. ఈమేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ములుగును మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసిందని, ఆ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారని అన్నారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్లోనే ఉండిపోయిందన్నారు. ఆ బిల్లుకు ఆమోదముద్ర వేసి ములుగును మున్సిపాలిటీ మార్చాలని తాజాగా గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారని సీతక్క తెలిపారు. అలాగా జైనూర్ ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆరా తీశారని వెల్లడించారు. ఆదివాసీల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకునేందుకు త్వరలో ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటించాలని కోరామని, అందుకు వారు ఒప్పుకున్నారని సీతక్క వెల్లడించారు.

# జాతీయ రహదారులను అభివృద్ధి చేయండి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ కు వినతిపత్రం..



వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కడియం కావ్య

అక్షరదర్బార్, హన్మకొండ: అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర అత్యంత కీలకమని, మెరుగైన రవాణా వ్యవస్థ కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్ లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివ శంకర్ ను కలిసి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు. ఈసందర్భంగా రీజినల్ ఆఫీసర్ శివ శంకర్‌కు ఎంపీ కావ్య సమస్యలు వివరించారు. అందులో నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం జాతీయ రహదారిలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణపురం వరకు సర్వీస్ రోడ్డును పొడగించాలని కోరారు. దీని వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వీలు కలుగుతుందని అన్నారు. ఎన్ హెచ్– 563లో భాగంగా వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్–ఖమ్మం నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడానికి అ న్ని అర్హతలు ఉన్నాయని అన్నారు. ఎన్ హెచ్–353 లో సీఆర్ నగర్, భూపాలపల్లి నుండి ఘనపూర్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పాల్గొన్నారు.

# ల్యాబ్ కు యాదాద్రి లడ్డూ

తిరుమల ఇష్యూ వేళ అలర్టయిన యాదాద్రి అధికారులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా దుమారంరేపుతున్న వేళ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ల్యాబ్‌కు పంపారు. మదర్ డెయిరీ ఈ నెయ్యి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. గుడిలో అమ్మే లడ్డూతోపాటు పులిహోర నాణ్యతపైనా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.



# చేపల లారీ బోల్తా..

- ఎగబడి ఏరుకున్న జనం...
- తోపులాట, పోలీసుల రంగప్రవేశం
- మహబూబాబాద్ జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా మరిపెడలో చేపల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. ఖమ్మం నుంచి వరంగల్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరికి గాయాలు అయ్యాయి. లారీ బోల్తాతో చేపలన్నీ రోడ్డుపై పడిపోయాయి. దీంతో వాటిని చూసిన జనం బతికున్న చేపల (లైవ్ ఫిష్) కోసం ఎగబడ్డారు. రోడ్డుపై చెల్లాచెదురుగా పడిన చేపలను ఏరుకుని సంచుల్లో వేసుకుని తీసుకెళ్లారు. ఈక్రమంలోనే తోపులాట జరగ్గా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపుచేశారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.



# కేటీఆర్ కనిపించడం లేదు..

### సిరిసిల్ల ఎమ్మెల్యేపై పోలీసులకు బీజేపీ నేత ఫిర్యాదు

అక్షరదర్బార్, సిరిసిల్ల : సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కనిపించడంలేదని గంభీరావుపేట పీఎస్‌లో కేసు నమోదైంది. బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంతోపాటు పలు గ్రామాలు నిత్యం సమస్యలతో పోరాటం చేస్తున్నాయని చెప్పారు. నియోజకవర్గాన్ని పట్టించుకునే తీరిక మాత్రం కేటీఆర్‌కు లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి సిరిసిల్లను గాలికి వదిలేయడం సరికాదన్నారు. 3 మండలాలకు ప్రధాన రహదారి అయిన గంభీరావుపేట మండలం పరిధిలోని లింగన్నపేట వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే ఇకనైనా నియోజకవర్గంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

# వాడివేడిగా బల్దియా కౌన్సిల్ సమావేశం

- అవమానిస్తున్నారంటూ బీజేపీ కార్పొరేటర్ల ధర్నా..
- ప్రతిపక్ష కార్పొరేటర్లపై ప్రభుత్వం వివక్ష చూపుతోందంటూ ఆగ్రహం
- కొట్టిపారేసిన అధికార పక్షం..

పలు కీలక అంశాలకు ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం

అక్షరదర్బార్, హన్మకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. మొదటగా 61వ డివిజన్ కార్పొరేటర్ దివంగత ఎలకంటి రాములు మరణానికి సంతాపం తెలియజేసి, మౌనం పాటించిన అనంతరం సభ మొదలైంది. కాగా, బీజేపీ కార్పొరేటర్ల డివిజన్లపై ప్రభుత్వం పక్షపాత ధోరణిని చూపుతోందని ఆరోపిస్తూ సహచర కార్పొరేటర్లతో 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ సమావేశ మందిరం గేటు ముందు ధర్నాకు దిగారు. గతంలో ఎన్నడూలేని విధంగా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో సభ నడించిందని, సభ్యులందరికి మాట్లాడే అవకాశం కల్పించామని మేయర్‌తోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించగా, మరికొన్నింటిని పెండింగ్‌లో పెట్టారు.

## బీజేపీ కార్పొరేటర్ల బైఠాయింపు

బీజేపీ కార్పొరేటర్ల డివిజన్లపై ప్రభుత్వం పక్షపాత ధోరణిని చూపుతోందని ఆరోపిస్తూ సహచర కార్పొరేటర్లతో కలిసి 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ సమావేశ మందిరం గేటు ముందు ధర్నాకు దిగారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం విపక్ష కార్పొరేటర్లపై వివక్ష చూపుతూ నిధులు కేటాయింకాకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని అభినవ్ భాస్కర్ ఆరోపించారు. కార్పొరేటర్లకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకపోవడం దౌర్భాగ్యమని అన్నారు. సమావేశ మందిరంలోకి బీజేపీ కార్పొరేటర్లు పంపకుండా పోలీసులు అత్యుత్సాహం చూపారని దుయ్యబట్టారు.

## వరంగల్ పై సీఎం దృష్టి : కొండా సురేఖ

హైదరాబాద్ తర్వాత వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టిపెట్టారని మంత్రి కొండా సురేఖ అన్నారు. జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ మీటింగ్ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్లో తీర్మానం చేశామన్నారు. విపక్ష కార్పొరేటర్లకు కూడా అందరితో సమానంగా మాట్లాడడానికి సమయం కేటాయించామన్నారు. నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకునే విధంగా తిర్మానంచేశారన్నారు. వరంగల్ నగరంలోని అన్ని చెరువుల అభివృద్ధికి తీర్మాణం చేశామన్నారు. నయింనగర్ నాలా బ్రిడ్జితో ముంపు ప్రాంత వాసుల కష్టాలు తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి తీర్మాణం చేసుకున్నామని, కాళోజీ కళా క్షేత్రంపై గత ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, ముఖ్యమంత్రి చొరవతో ప్రత్యేక ఫండ్స్ తీసుకొచ్చి నిర్మాణం పూర్తిచేశామని సురేఖ అన్నారు. వర్షాకాలంలో ప్రబలుతున్న రోగాలపై ప్రత్యేక టీం ఏర్పాటు చేశామని, విద్యా, వైద్యం, అభివృద్ధి, సంక్షేమాలపై రేవంత్ రెడ్డి ఆదేసానుసారం ముందుకెళ్తున్నామని తెలిపారు. గత పాలకుల విమర్శలు పట్టించుకోమని... మా పని మేం చేసుకుంటూ పోతున్నామని అన్నారు. లక్షల కోట్లు మింగిన బీఆర్ఎస్ ప్రభుత్వం మాకు అప్పుల కుప్పతో ప్రభుత్వాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టిందన్నారు. ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలను సకాలంలో ఇస్తున్నామని, ఎక్కడా తగ్గకుండా ప్రతిచోట సంక్షేమ పథకాలను జనాలకు అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా ఉన్న సీఎం హెల్త్ రిలీఫ్ ఫండ్ మా ప్రభుత్వంలో క్లియర్ చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడమే తప్ప ఏమీ చేయలేదని సురేఖ అన్నారు.

## నయా వరంగల్ నిర్మాణమే లక్ష్యం...

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

గతంలో ఎన్నడూ జరగని రీతిలో సభ మర్యాదలు పాటిస్తూ పార్టీలకు అతీతంగా ప్రతి సభ్యుడికి అవకాశం కల్పించామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక శాసనసభ్యులుగా తాము చేసిన పనులు.. చేయబోయే పనులు.. చేయాల్సిన పనులను సభలో వివరించామన్నారు. మేయర్, మంత్రి,ఎమ్మెల్యేలమంతా వరంగల్ కార్పొరేషన్ కి రావాల్సిన నిధుల కోసం తీర్మాణం చేశామన్నారు. అందరి సహకారంతో నయీం నగర్ బ్రిడ్జి నిర్మాణం నిర్ణీత సమయంలో పూర్తయిందన్నారు. ముఖ్యంగా అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సరఫరా అంశాలపై కూలంకషంగా చర్చించామన్నారు. అన్నిశాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలపై స్పందించలేని అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. బడ్జెట్ లేకున్నా గత పాలకులు కోట్లలో పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. ప్రథమ పౌరులకు కనీస స్వేచ్ఛ ఇవ్వని దాఖలు కానీ నేడు అన్ని పార్టీల కార్పొరేటర్లకు మాట్లాడే అవకాశం కల్పించామన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానికి ఎటువంటి తారతమ్యం లేదన్నారు. త్వరలో ముఖ్యమంత్రి పర్యటన ఉండబోతుందని, కనీవినీ ఎరుగని రీతిలో మహా నగరానికి నిధులు కేటాయించబోతున్నారన్నారు. ఇష్టానుసారంగా కార్పొరేషన్ నడిపించిన గత పోకడలకు స్వస్తి పలికి మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు అందరం నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని అన్నారు.

## ఆమోదం పొందినవి..

- వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో కార్మికులు బొట్ల దేవస్వామి, కుమ్మ దేవయ్య ప్రమాదవశాత్తు మరణించగా వారికి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించ గా దీనికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- అన్నపూర్ణ పథకం ద్వారా ఐదు రూపాయలకే పేదలకు ఆహార సరఫరా చేయుటకు 10 నెలలకుగాను అక్షయపాత్ర ఫౌండేషన్ వారికి నిధులు చెల్లించేందుకు తీర్మానించారు.
- హనుమకొండ ఇండోర్ స్టేడియంలో ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న బ్యాట్మెంటన్ కోచ్ కాలపరిమితి ముగియనున్నందున మరో సంవత్సరం పొడిగించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- 15వ ఆర్థిక సంఘం నిధుల కింద తాగునీటి సరఫరా పారిశుద్ధ్యం ఇతర అభివృద్ధి పనుల కోసం వివిధ పనుల మంజూరీ కోసం మిగులు నిధుల నుండి అంటైడ్ పనులు ప్రతిపాదనలు పరిపాలన హితమైన ఆమోదం కోసం కౌన్సిల్ తీర్మానించింది.
- అర్బన్ మలేరియా విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం దినసరి వేతనం కింద 90 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి వేతనాలు పెంచేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో 100% ఇంటింటి నుండి చెత్త సేకరణ కోసం , నీటి సరఫరా, ఇతర అవసరాల నిమిత్తం అదనంగా 250 మంది వర్కర్లను ఔట్ సోర్సింగ్ పద్ధ తిన తీసుకునేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- వరంగల్ మహానగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం 15వ ఆర్థిక సంఘం నిధుల కింద నీటి సరఫరా పారిశుద్ధ్యం ఇతర అభివృద్ధి పనుల మంజూరు కోసం 15 ఆర్థిక సంఘం మిగులు నుండి చేపట్టాల్సిన పరిపాలనపరమైన అనుమతి కోసం కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- మహానగరపాలక సంస్థకు చెందిన మేయర్, ఎక్స్ అఫీషియల్ సభ్యులు, కమిషనర్, డిప్యూటీ కమిషనర్, కార్పొరేటర్లు ఇతర అధికారులు స్టడీ టూర్ లో భాగంగా మధ్యప్రదేశ్, కేరళ లోని స్మార్ట్ సిటీల సందర్శన కోసం వెళ్ళుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.
- ముఖ్యమంత్రి హామీ పథకంలో భాగంగా రెండవ డివిజన్లో పూర్తిచేసిన పనుల కోసం 38 లక్షల 318 రూపాయలు సంబంధిత కాంట్రాక్టర్ కు మున్సిపల్ జనరల్ నుంచి చెల్లించేందుకు కౌన్సిల్ తీర్మానించింది.
- ఔట్ సోర్సింగ్, దినసరి వేతన కార్మికుల వేతనాలు చెల్లించేందుకు 75 లక్షల రూపాయ ల పరిపాలన పరమైన నిధుల మంజూరు కోసం తీర్మానించింది.
- మహానగర పాలక సంస్థ అన్ని భాగాల్లో పనిచేస్తున్న 163 మంది డ్రైవర్, ఓనర్ పథకంలో ఆటో సెంటర్ల దినసరి వేతన కార్మికుల వేతనాలు చెల్లించేందుకు అనుమతించింది.
- డిప్యూటేష న్ పద్ధతిన పనిచేస్తున్న ఎనిమిది మంది హోంగార్డుల నెలవారి రెమ్యూనరేషన్ కోసం మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి చెల్లించేందుకు పాల నాపరమైన అనుమ తుల మంజూరు నిమిత్తం కౌన్సిల్ అనుమ తించింది.
- మంచినీటి సరఫరా నిర్వహణ అవసరమైన సివిల్, ఎలక్ట్రికల్, మెకానిక్ రిపేర్ వర్కులు చేపట్టేందుకు రాంపూర్ లో సంప్ నిర్మాణం, మోటర్ల కొనుగోలు నిమిత్తం నాలుగు లక్షల ఇరవై వేల రూపాయల జనరల్ ఫండ్ నిధుల నుండి కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

# తొర్రూరు మాజీ సర్పంచ్ కు మూడేళ్ల జైలు శిక్ష

### తీర్పు వెల్లడించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి

అక్షర దర్బార్, తొర్రూరు: తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4000 ల జరిమానా విధిస్తూ... తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారని తొర్రూరు ఎస్సై ఉపేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. 2013 వ సంవత్సరంలో అప్పటి తొర్రూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ తొర్రూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్ధరాత్రి ఓ మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా, అప్పటి తొర్రూరు ఎస్సైగా ఉన్న రాయల వెంకటేశ్వర్లు రెడ్ హ్యాండ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ సార్ల రాజు విచారణ చేపట్టి కోర్టులో చార్జీట్ ఫైల్ చేశారు. సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్, రేవతి దేవి కేసు వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు.

# స్వచ్ఛ గ్రామాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

అక్షర దర్బార్ మల్లార్ : గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛతలో ముందంజలో నిలిపేందుకు ప్రజలు సహకరించాలని, స్వచ్ఛ గ్రామాలే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాలు ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జేసిబి సహాయంతో మల్లారంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు,పిచ్చిమొక్కలు తొలగించారు.



జేసీబీ సాయంతో రోడ్డుకిరువైపులా ముళ్ల చెట్లను తొలగిస్తున్న పంచాయతీ సెక్రటరీ